

WWW.EPAPER.MAHAADAILY.COM
# మహా పత్రిక
ఖమ్మం
28-05-2024 | బుధవారం
భద్రాద్రి కొత్తగూడెం











## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్
# కన్నుమూత

### గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన బీఆర్ఎస్ నేత

**ప్రజా సేవలో చిరస్మరణీయులైన మదన్ లాల్**

**ఒక నాయకుడి మౌన ప్రస్థానం... వైరా విషాదంలో..**

**నిబద్ధత, నిజాయితీకి మారుపేరైన నాయకుడు**

07

ఆయన పాదయాత్రలు మట్టిలో మిగిలిపోయాయి... మాటలు ప్రజల గుండెల్లో మిగిలిపోయాయి. రఘునాథపాలెం మట్టిలో పుట్టిన ఓ సాధారణ గిరిజన యువకుడు... రాజకీయ సముద్రంలో ఒంటరి పడవగా తేలుతూ ప్రజల విశ్వాసాన్ని కొల్లగొట్టిన నాయకుడయ్యాడు. నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పోరాడిన మదన్ లాల్ గుండె నిలిచిపోయింది... కానీ ఆయన మానవతా హృదయం మాత్రం ప్రజల గుండెల్లో మార్మోగుతూనే ఉంటుంది. ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక భద్రతగల శక్తిగా, ఒక వచనానుగుణుడిగా మదన్ లాల్ జీవితం ప్రజాస్వామ్యానికి ఓ విలువైన పాఠం. వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ వరకు, విజయం నుంచి ఓటమి వరకు, ప్రజల ఆశీర్వాదం నుంచి రాజకీయ అస్పష్టతల దాకా... ఆయన ప్రయాణం తెలంగాణ గ్రామీణ రాజకీయాల గమ్యాన్ని సూచించిన బల్లెం వలె నిలిచింది. - మహా, ఖమ్మం

## పార్టీకి తీరని లోటు
**- కేటీఆర్ సంతాపం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు మదన్ లాల్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్టీకి, రాష్ట్రానికి, గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. "మదన్ లాల్ చేసిన సేవలు మరువలేనివి... నిజాయితీ, నిబద్ధతకు ఆయనే నిదర్శనం. మనం ఓ మంచి నాయకుడిని కోల్పోయాం," అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కేటీఆర్, మదన్ లాల్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.



మహా పత్రిక
ANN తెలుగు

# పోస్టుమాస్టర్ నిర్లక్ష్యం.. గుట్టలుగా పేరుకుపోయిన ఉత్తరాలు



**అశ్వారావుపేట, మే 27, మహా :** అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక గ్రామంలో పోస్టు శాఖ విధుల్లో నిర్లక్ష్యం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ శశాంక్ గత రెండేళ్లుగా పోస్టాఫీస్‌కు వచ్చే ఉత్తరాలు, ఆధార్ కార్డులు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా తన వద్దే నిల్వ ఉంచినట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు శశాంక్‌ను వివరణ కోరగా, ఆయన దురుసుగా ప్రవర్తించాడని వారు తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు పోస్టు కార్యాలయంలో ఉన్న డాక్యుమెంట్లను, లెటర్లను వీడియో తీసి, అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పబ్లిక్ సేవలను నిర్వహించాల్సిన పోస్టుమాస్టర్ బాధ్యతలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొత్త కల్వర్టర్ నిర్మించండి

**మధిర, మహా :** మధిర పట్టణంలోని 18 డివిజన్ లడక్ బజార్ నందు రైల్వే మూడో లైన్ నిర్మాణం వల్ల కల్వర్టర్ మూసుకొని పోయి వరద నీరు వెళ్లే పరిస్థితి లేనందున కొత్త కల్వర్టర్ నిర్మించి వరద నుండి నివాస ప్రాంతాలను కాపాడవలసినదిగా, అలాగే కాలవలో పూడిక తీపించి వరద నీరు ప్రవహించే విధంగా చూడాలని ఈరోజు 18 డివిజన్ లడక బజార్ మహిళలుమున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.. దీనిపైస్పందించినమున్సిపల్‌కమిషనర్‌గారువెంటనేపరిశీలించివరదనీరునివాస ప్రాంతాలను ముంపునకు గురికాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.. 18వ డివిజన్ మహిళలు వనపర్తి కళావతి, సాజిదా, హనీఫా బి, బేగం, జానబీ, ఖాసీంబి, మరియమ్మ, మొదలగు వారు వినతిపత్రం అందచేశారు

# జిల్లాలో 7 గురు ఎస్సైలు బదిలీ

**ఖమ్మం, మహా :** జిల్లాలోని వేరువేరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఏడుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. సీసీఎస్ ఖమ్మంలో పనిచేస్తున్న ఎస్ఐ ఎన్. వెంకట కృష్ణను తల్లాడ పోలీస్ స్టేషన్‌కు పంపారు. ఆయన స్థానంలో తల్లాడలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బి. కొండల్ రావును ఖమ్మం2టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇదే విధంగా, సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ టీ. కవితను వెంసూరుకు బదిలీ చేశారు. వెంసూరు ఎస్ఐ ఎస్. వీర ప్రసాద్‌ను ఖమ్మం టాస్క్ ఫోర్స్‌కు పంపారు. కాగా, సీసీఆర్బీ ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం. రవిని చింతకాని పోలీస్ స్టేషన్‌కు, చింతకానిలో పనిచేస్తున్న ఎస్‌కే. నాగుల్ మీరాను తిరిగి సీసీఆర్బీ ఖమ్మానికి పంపారు. అలాగే, ఖానాపురం హవేలి విఆర్ విభాగంలో ఉన్న ఎస్ఐ కె. మధుబాబును ఖమ్మం2టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీలను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు పరిపాలనా కారణాలతో చేపట్టినట్టు తెలుస్తోంది. సంబంధిత ఏసీపీలు ఆ ఎస్సైలను తక్షణమే రీలీవ్ చేసి కొత్తగా నియమించిన స్టేషన్లకు రిపోర్ట్ చేయించి, వారి రిపోర్టింగ్ తేదీని పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తెలియజేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## కలెక్టర్ సారో....

# రైతుగా బ్రతకటమే పాపమా?

- వ్యవసాయం చేయడమే నేరమా?
- దిగుమతి కానీ ధాన్యానికి కారకులు ఎవరు?
- తహసీల్దారును ప్రశ్నించిన రైతన్నలు
- పేపర్ తో సమాధానం అంటూ మాటలతో సరిపెట్టిన తహసిల్దార్



**తల్లాడ, మహా.** రైతు లేనిదే రాజ్యం లేదంటారు కొందరు.వ్యవసాయాన్ని పండగ చేస్తామంటారు మరికొందరు .ఆ పార్టీ ఈ పార్టీ అని లేకుండా అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన మాది రైతు రాజ్యం రైతును రాజును చేయడమే మా లక్ష్యం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో తమ రాజకీయ చదరంగంలో రైతును ఒక పావుగా మార్చారు.చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి చులకనగా మారింది రైతు జీవితం.ఈ వ్యవస్థలో ఈజీ మనీ కోసం ఎవరినైనా మోసగించాలి అని ఆలోచన వస్తే చాలు ఎదుటివాడు రైతు అయితే చాలు మన పని అయిపోయినట్లే అనే విధంగా మారింది రైతు జీవితం.రైతు నోటి వెంటే వ్యవసాయం చేయటమే దండగ అనే దుస్థితికి రైతును తీసుకొచ్చారు.రాష్ట్రంలో రైతు పరిస్థితి అంత దయనీయంగా తయారైంది. అందులోనూ ఆ గ్రామ రైతులు చేసుకున్న పాపం ఏమిటో తెలియదు కానీ గత ఐదు,ఆరు సంవత్సరాలుగా రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణాతీతం.ఎక్కడైనా పంట పండించాలంటే రైతులు కష్టపడాలి.ఆ గ్రామంలో మాత్రం పండించిన పంట అమ్మాలి అంటే అష్ట కష్టాలు పడాలి. తమ కష్టాన్ని కాజేస్తున్నారు,తమకు అన్యాయం జరుగుతుంది అంటూ ఎన్నో ఫిర్యాదులు,ఎన్నోసార్లు ధర్నాలు చేసిన ఆ గ్రామ రైతులు మీద మాత్రం అధికారులకు జాలి కలగదు.మేము రైతులమా లేక ఉగ్రవాదులమా? రైతుగా బ్రతకటమే పాపమా? వ్యవసాయం చేయడమే నేరమా? మేము చేసిన పాపం ఏమిటి అని స్థానిక తహసీల్దారిని ప్రశ్నించిన సరైన సమాధానం లేక వ్యవసాయంలో పేపర్లకే పరిమితమైన ఆ గ్రామ రైతు చరిత్ర.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం పాపి రెడ్డి అనే రైతు తెలిపిన వివరాల ప్రకారం తాను కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో బోనస్ తో కలిపి సన్న రకం ధాన్యానికి మంచి ధర లభిస్తుందని సుమారు 15 ఎకరాలు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని 795 బస్తాల(40కేజీ)సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వం నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రానికి తోలితే, ఫిర్యాదు వచ్చిందని సాకుతో విచారణ జరపటమే కాకుండా వారం రోజుల తర్వాత తేమ శాతం కొద్దిగా పెరిగింది అంటూ ధాన్యం లారీని దిగుమతి కాకుండా తిరిగి వెనక్కి పంపించారని రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు.తన ధాన్యం దిగుమతి కాకపోవడం వెనక ఉన్న కారణాలు ఏంటో తెలపాలని తోటి రైతుల సహకారంతో సుమారు 6 గంటల పాటు నిరసన వ్యక్తం చేసాడు. దీంతో సమాచారం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ వి.సురేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకోగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని పంపిస్తే దిగుమతి కాకపోవడానికి గల కారణాలు ఏంటో తెలపాలని,ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేసిన తప్పిదానికి రైతుకు శిక్ష ఏంటని రైతులు ప్రశ్నించారు.అంతేకాకుండా గ్రామంలోని దొడ్డు రకం ధాన్యం పండించిన రైతులకు కనీస సమాచారం లేకుండా క్వింటాకు 9 నుంచి 10 కేజీల వరకు కోత విధించారని తెలిపారు.దీంతో స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ ధాన్యం దిగుమతి కాకపోవడానికి గల కారణం అకాల వర్షాల వలన ధాన్యంలో తేమశాతం పెరగడమేనని,పరిశీలించకుండా పంపించినందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకుడే బాధ్యత తీసుకొని ధాన్యాన్ని పంపించేలా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చాడు. దొడ్డు రకం ధాన్యం కోత విషయంలో జెసి గారితో మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. తాహసిల్దార్ సురేష్ కుమార్ తనకున్న వాక్చాతుర్యంతో పేపర్తో సమాధానం ఇస్తానంటూ మాటలతో రైతులను శాంతింప పరిచారు కానీ ధాన్యం లారీ దిగుమతి కాకపోవటం వెనుక ఉన్న కారకులు ఎవరో తెలపకపోవడం, ఎవరికైనా చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కాక కనీసం జిల్లా కలెక్టర్ సారైనా స్పందించాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రధానోపాధ్యాయులు విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలి




## : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ఖమ్మం, మహా :** జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రిపెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంచి నేతను కోల్పోయాం

■ బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

■ మదన్‌లాల్ మృతదేహం వద్ద బిజెపి నేతల నివాళి



**ఖమ్మం, మహా :** ఖమ్మం జిల్లాలో గిరిజన వర్గానికి చెందిన మంచి నేతను కోల్పోయామని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన విషయం తెలియగానే పార్టీ శ్రేణులతో కలిసి నెల్లూరి కోటేశ్వరరావు ఖమ్మం నగరంలోని కోర్టు ఎదురుగా ఉన్న మదన్‌లాల్ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు కుంగిపోకుండా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసేలా శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వెల్లడిరచారు. మదన్‌లాల్ మృతదేహానికి ఈ సందర్భంగా కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మందడపు సుబ్బారావు, నున్నా రవి కుమార్, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య, రవి రాథోడ్, కుమిలి శ్రీనివాస్, కందుల శ్రీక్రిష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు. మదన్‌లాల్ మృతికి సుధాకర్‌రెడ్డి సంతాపం వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మృతి పట్ల బిజెపి జాతీయ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమం కోసం రాజకీయాల్లోకొచ్చిన మదన్‌లాల్ వైరా శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి



**నేలకొండపల్లి, మే 27 మహా:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని చెరువుమాధారం లోని రైతు వేదిక వద్ద చెరువుమాధారం, రాయగూడెం, ముజ్జిగూడెం, అనాసాగరం, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంగళవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రతీ పేదోడికి ఇందిరమ ఇళ్ల ను మంజూరు చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కోన్నారు. ఏడాదిలోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు ఈవూరి శ్రీనివాసరెడ్డి, కె.నాగేశ్వరరావు, తుమ్మా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

■ మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

■ మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం, మహా :** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

# ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరని లోటు

■ టిఆర్ఎస్ శ్రేణులు

■ వైరా రింగ్ రోడ్ సెంటర్లో మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

■ రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత సెంటర్ వరకు భారీ ర్యాలీ







**వైరా మహా :** వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ మదన్లాల్ ఆక్వస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరనిలోటని టిఆర్ఎస్ నాయకులు అన్నారు వైరా పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైరా శాసనసభ్యులుగా బానోతు మదన్లాల్ వైరా ప్రాంత అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేశారని అదే విధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని వైరా నియోజకవర్గంలో వైరా కొనిజర్ల కారేపల్లి ఏన్కూరు జూలూరుపాడు మండలాల అభివృద్ధికి తనదైన ముద్రవేశారని అన్నారు వైరా నియోజకవర్గంలో రజబలి తర్వాతకి వైరా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలిచే అంత స్థాయి నాయకుడు మదన్ లాల్ అని అన్నారు ఆయన ఆకస్మిక మరణం వైరా నియోజవర్గానికి తీరనిలోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుమాదినేనిదుర్గా ప్రసాద్ కామినేనిశ్రీనివాసరావు తన్నీరు నాగేశ్వరావు లగడపాటి ప్రభాకర్ రావు రంగ సత్యనారాయణ పుప్పాల అనంత రామయ్య షేక్ బాషా వనమా విశ్వేశ్వర రావు మిట్టపల్లి సత్యంబాబు మిట్టపల్లి కిరణ్ కొత్త వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు లాల్ అహ్మద్ కారుకొండ బోస్ భక్తుల లింగారావు భక్తుల వెంకటేశ్వర్లు పల్లెపురము వెంకటేశ్వరావు ఏదునూరి శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు

Follow: @ANNTELUGU
28-05-2024 | బుధవారం
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సర్కార్ బడులలో నాణ్యమైన విద్య



**కారేపల్లి, మహా ,** సర్కార్ బడులలో ప్రయివేటుకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని టీఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి డీఎస్. నాగేశ్వర రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు లక్ష్యంగా యూటీఎఫ్ చేట్టిన ప్రజా చైతన్య జాత మంగళవారం కారేపల్లికి చేరుకుంది. మండలంలోని ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలల్లో తల్లిదండ్రులకు సర్కార్ బడులలో అందుతున్న విద్య, ఉచిత సౌకర్యాలను వివరిస్తూ ప్రజాజాత సాగింది. ఈసందర్బంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్ జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ సర్కార్ బడులలో క్వాలీఫైడ్ ఉపాధ్యాయులు, కంప్యూట్ విద్యాభోధన, మధ్యాహ్న భోదనం, అల్పాహారం, పాఠ్యపుస్తకావు, యూనిఫామ్ వంటి అనేక సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. తల్లిదండ్రుల మద్దతుతో అద్భుత ఫలితాలు రాబట్టవచ్చన్నారు. కారేపల్లి మండలంలో ప్రభుత్వం పాఠశాలలు పదిలో నూరు శాతం ఫలితాలు సాధించి సత్తాచాటాయన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జిల్లా కార్యదర్శి పి.సురేష్, కామేపల్లి మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మంగీలాల్, కృష్ణారావు, నాయకులు సంతులాల్, ఎం.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# కారేపల్లిలో మదన్‌లాల్ మృతికి బీఆర్ఎస్ నివాళ్లు



**కారేపల్లి, మహా,** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మృతితో కారేపల్లి మండలం బీఆర్ఎస్ శ్రేణులలో విషాద చ్ఛాయలు నెలకొన్నాయి. మంగళవారం కారేపల్లి బస్టాంట్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మదన్‌లాల్ చిత్రపటానికి ఉంచిన బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్బంగా కారేపల్లి మండలానికి మదల్‌లాల్‌తో ఉన్న అనుబంధాన్ని, ఆయన చేసిన అభివృద్ధిని నాయకులు గుర్తుచేసుకున్నారు. అభివృద్ధి కోసం మంత్రులు, ముఖ్యమంత్రుల స్ధాయి నేతలతో పాటు, ఉన్నతాధికారులకు కలిసి విన్నవించే చొరవ అయనను ఉన్నతస్ధాయిలో నిలిపిందని నాయకులు కొనియాడారు. ఆయన మృతి జీర్ణించుకోలేక పోతున్నట్లు వాపోయారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతికి నివాళ్లు ఆర్పించారు. వివిధ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మృతికి నివాళ్లు ఆర్పించారు. నివాళ్లు ఆర్పించిన వారిలో తోటకూరి పిచ్చయ్య, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, ముత్యాల సత్యనారాయణ, అడప పుల్లారావు, నర్సింగ్ శ్రీనివాసరావు, ధరావత్ మంగీలాల్, ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, షేక్ గౌసుద్దీన్, జడల వెంకటేశ్వర్లువసంత, ఇస్లావత్ బన్సీ లాల్, తాత వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకట అప్పారావు, కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల, బానోతు దేవ్లానాయక్, పెద్ద బోయిన ఉమాశంకర్, గుగులోతు చిన్న నాయక్. మాలోత్ శకుంతలకిషోర్, బానోతు పద్మావతి, ఇమ్మడి తిరుపతిరావురమాదేవి, వై.ప్రకాష్, జానకి సంతాపాన్నివ్యక్తం చేశారు.

# మహిళల ఆరోగ్యానికి అండగా“ఆరోగ్య మహిళా”





**ఖమ్మం, మహా :** మహిళల ఆరోగ్యం దేశ ఆరోగ్యానికి ప్రతిబింబం. కుటుంబ సంక్షేమానికి, సమాజ ఆరోగ్యవృద్ధికి మూలస్తంభంగా నిలిచే మహిళలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ అవసరమనే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ఆరోగ్య మహిళా” కార్యక్రమం ఖమ్మం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని మరింత సమీక్షించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మే 27న ఖమ్మం అర్బన్‌లోని పాత మునిసిపాలిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించారు. ఉదయం పది గంటల సమయంలో ఆమె క్లినిక్‌ను పరిశీలించి అక్కడి వైద్య సేవల నిర్వహణను సమీక్షించారు. ఈ సందర్భంగా క్లినిక్‌లో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆరోగ్య కార్యకర్తల తీరును ఆమె అభినందించారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సీలు), అర్బన్ ఆరోగ్య కేంద్రాల (యు.పి.హెచ్.సీలు) ద్వారా మహిళలు డాక్టర్లచే పరీక్షించబడిన తరువాత మంగళవారం రోజున ఆరోగ్య మహిళా క్లినిక్‌కు పంపించబడతారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

# ఫోటో స్టూడియోలు బంద్ విజయవంతం



**నేలకొండపల్లి, మే 27 మహా:** ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కుంటున్న పలు సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఫోటో స్టూడియో లు బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలో మంగళవారం ఫోటో స్టూడియోలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ మాట్లాడారు...వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎన్నో ఏళ్ల గా స్టూడియో ధరలను సవరణ చేయాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా స్టూడియో సేవలు ధరలు మారకపోవటం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని అన్నారు. కష్టమర్లు, ప్రభుత్వ అధికారులకు తెలియజేసేందుకు బంద్ ను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, మండల కోశాధికారి వల్లాల ఉపేందర్, దండా సత్యనారాయణ, రామగిరి రవి, కొత్తకొండ వెంకట్, షేక్ మౌలానా, జెర్రిపోతులు అంజిని తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల విక్రయంలో నిబంధనలు పాటించాలి



**ఇల్లందు , మహా :** టేకులపల్లి మండల వ్యాప్తంగా సీడ్స్ అండ్ పెటిలైజర్స్ డీలర్స్ లతో వ్యవసాయ శాఖ, ఏడిఏ లాల్చంద్ మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ ముత్యాలపాడు రైతు వేదికలో సమావేశమై పలు సూచనలు చేశారు రైతులు విత్తనాలు ఎరువులు పురుగుల మందు విక్రయించేటప్పుడు పాటించవలసిన పలు నిబంధనలను వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా డీలర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో కోడెదూడ మృతి



**టేకులపల్లి మహా :** టేకులపల్లి మండలం బద్దూతండ గ్రామపంచాయతీ నంద్యా తండ గ్రామంలో ఇస్లావత్ బాల్య కోడె దూడ సుమారు 40000 వేల రూపాయల దూడ విద్యుత్ ట్రాన్స్ఫారం మెయిన్ లైన్ తీగలు తగలడంతో షాక్ తో మృతి ఈ సంఘటనతో వారి కుటుంబంలో విషాదఛాయలు కల్ముకున్నాయి విద్యుత్ వైర్లతో మృతి చెందడంతో ప్రభుత్వం తరఫున పేద కుటుంబానికి సాయం చేయాలని కుటుంబ సభ్యులు వెడుకుంటున్నారు

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఖమ్మం మహిళా మార్ట్






**ఖమ్మం, మహా :** మహిళా సంఘాలకు అర్ధిక భరోసా కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ బుధవారం మంత్రులచే అధికారంగా ప్రారంభోత్సవంకు సంసిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వెల్లడించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి మంత్రులచే ప్రారంభోత్సవ ఏర్పాటు పనులను పరిశీలించారు. మార్ట్ లో ఏర్పాటు చేయు ఆర్గానిక్ ఉత్పత్తులు, మహిళాలచే చేసిన తినుబండారాలు, బొమ్మలు, ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, స్వయం తయారీ ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం బ్రాండ్ మార్క్ ను పరిశీలించారు. మార్ట్ ఆకర్షణీయంగా ఉండే విధంగా కంప్యూటరైజ్ బిల్లు, లోగోల నిర్వహణ పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు ప్రత్యేక కార్యచరణ రూపొంచామని చెప్పారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న వాటిని, వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, సామాన్లు అందంగా పొందికగా అమర్చాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పీఆర్ ఈఈ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసి విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను సమర్పించాలి

**ఖమ్మం, మహా:** 202425 సంవత్సరంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చే జారీ చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ లతో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in. ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ ఆన్ లైన్ దరఖాస్తు ప్రింట్ తీసుకొని, జిరాక్స్ సర్టిఫికెట్లను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా బిసి సంక్షేమ అధికారి కార్యాలయం కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ ఎస్ 30, వెంకటాయపాలెం నందు సమర్పించాలని బీసి సంక్షేమ అధికారిణి పేర్కొన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ కార్యాచరణ వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, మహా :** ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. యూనిట్ల కొరకు పశుగ్రాసం పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇదివరకే ఉన్న గేదెల పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యమైన పశుగ్రాసం పెంపుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకై ప్రతి గ్రామంలో రైతులను గుర్తించి వారికి పశుగ్రాసం విత్తనాలు తదితర సహకారం అందజేయాలని, లబ్ధిదారులు, పశుగ్రాస రైతులను టై అప్ చేయాలని అన్నారు. ప్రతి నెల 1000 గేదెలు కొనుగోలుకు కార్యాచరణ చేయాలని, జులై నుండి కొనుగోలు ప్రారంభం కావాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలుకు వారం వారిగా కార్యాచరణ చేసి, ఏ వారం ఏ ఏ లబ్ధిదారులకు అందజేస్తుంది ప్రణాళిక చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ పిదప, యూనిట్ల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. యూనిట్లు ఉన్నవి లేనివి తనిఖీలు చేస్తూ, వాటికి కావాల్సిన చికిత్సలు, మందులు అందజేయాలని, పాల ఉత్పత్తి పెరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల ఇన్సూరెన్స్ కొరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించాలన్నారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల వివరాలు కార్పొరేషన్, బ్యాంకుల వారిగా సిద్ధం చేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులు పరిశీలన పిదప ఆయా బ్యాంకులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు 7722 ప్రతిపాదనలు బ్యాంకులకు పంపగా, 5183 లకు సమ్మతి అందినట్లు తెలిపారు. జూన్ 2 న అన్ని వర్గాలకు సంబంధించి రాజీవ్ యువ వికాసం మంజూరులు అందజేతకు చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం నగరంలో అన్ని హంగులతో మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి సిద్ధం అయినట్లు కలెక్టర్ అన్నారు. ఇంకనూ మిగులు ఏర్పాట్లు ఉంటే బుధవారం ఉదయం లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాస రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకం



- **శిక్షణ పొందిన సర్వేయర్లు భూ హద్దులలో రైతులకు న్యాయం చేయాలి**
- **ల్యాండ్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**
- **టిటిడిసి లో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లల శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి భవనంలో సర్వే, ల్యాండ్ రికార్డు శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. భూభారతి చట్టం, భూ సమస్యలపై సమగ్ర అవగాహన, భూ మ్యాప్, నక్షా, భూ హద్దులు తదితర విషయాలపై స్పష్టంగా సర్వేయర్ల అవసరమని వారి విధుల పై అవగాహన కల్పిస్తు కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన సెక్షన్ ల ప్రకారం భూముల క్రయ విక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేయర్ల శిక్షణలో ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం, మే 27 (మహా):** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు మరియు మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి.అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు మరియు అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,డీసీ హెచ్ ఓ రవిబాబు,జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈ ఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.50 లక్షల ఎల్ వోసీ పత్రం మంజూరు



**ఖమ్మం, మహా :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు కీమోథెరపీ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షలకు ఎల్ వోసీ పత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైంది. ఇటీవల కేన్సర్ బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీని కలిసి.. అత్యవసర వైద్య చికిత్స పొందేందుకు తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని, ఆదుకోవాలని వేడుకోగా.. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో కీమోథెరపీ చికిత్స కోసం.. ఈ మేరకు రూ.2,50,000లను మంజూరు చేయించారు. కాగా.. మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా.. పేరుపల్లికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు, అతడి కుటుంబ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలి

## - మైనింగ్ శాఖ ఎండీ భవేష్ మిశ్రా



**భద్రాద్రి కొత్తగూడెం, మే 27 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు మరియు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు మరియు నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్ మరియు ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ మరియు మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు మరియు ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ కు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు మరియు యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ మరియు మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మరియు ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన



**దమ్మపేట ,మే 27 మహా :** మండలంలోని మల్లారం క్లస్టర్ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత న రైతులకు ఖరీఫ్ పంట సాగు విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సదస్సులో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పంట సాగు ,ఎరువుల వాడకం ,రసాయనిక ఎరువుల తో కలిగే నష్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మందలపల్లి ,అల్లపల్లి , మల్లారం ,దమ్మపేట , ముష్టిబండ ,ఆఖినేపల్లి తదితర గ్రామాల రైతులు, మహిళలు, కళాశాల విద్యార్థులు, దాదాపు 100 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే నాగాంజలి మాట్లాడుతూ రైతు సోదరులు ఖరీఫ్ లో చేపట్టవలసిన సాగు వివరాలు, భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత మొదలైనటువంటి విషయాల గురించి రైతు సోదరులకు అవగాహన కలిగించారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, యూరియాని తక్కువగా వినియోగించడం, పంట మార్పిడి గురించి అవగాహన కలిగించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విత్తనాల ఎంపిక, విత్తనం కొనుగోలు చేసిన రసీదుని భద్రపరచడం, పర్యావరణాన్ని రక్షించడం, నీటి యాజమాన్యం, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, ఫామ్ పాండ్ యొక్క ఉపయోగాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వెటర్నరీ డాక్టర్ తేజ రాణి పశువులలో వేయించవలసిన టీకాల గురించి రైతులకు తెలియజేశారు. చివరిగా దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం వలన రైతులకు మేలు కలుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుకు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
28-05-2024 | బుధవారం
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం


# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కన్నుమూత



## గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన బీఆర్ఎస్ నేత

### ప్రజా సేవలో చిరస్మరణీయులైన మదన్ లాల్

### ఒక నాయకుడి మౌన ప్రస్థానం... వైరా విషాదంలో..

### నిబద్ధత, నిజాయితీకి మారుపేరైన నాయకుడు







**ఖమ్మం, మహా :** ఆయన పాదయాత్రలు మట్టిలో మిగిలిపోయాయి... మాటలు ప్రజల గుండెల్లో మిగిలిపోయాయి. రఘునాథపాలెం మట్టిలో పుట్టిన ఓ సాధారణ గిరిజన యువకుడు... రాజకీయ సముద్రంలో ఒంటరి పడవగా తేలుతూ ప్రజల విశ్వాసాన్ని కొల్లగొట్టిన నాయకుడయ్యాడు. నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పోరాడిన మదన్ లాల్ గుండె నిలిచిపోయింది... కానీ ఆయన మానవతా హృదయం మాత్రం ప్రజల గుండెల్లో మార్మోగుతూనే ఉంటుంది.

ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక భద్రతగల శక్తిగా, ఒక వచనానుగుణుడిగా మదన్ లాల్ జీవితం ప్రజాస్వామ్యానికి ఓ విలువైన పాఠం. వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ వరకు, విజయం నుంచి ఓటమి వరకు, ప్రజల ఆశీర్వాదం నుంచి రాజకీయ అస్పష్టతల దాకా... ఆయన ప్రయాణం తెలంగాణ గ్రామీణ రాజకీయాల గమ్యాన్ని సూచించిన బల్లెం వలె నిలిచింది. ఆయన మాటల్లో చెమట వాసన ఉంది. చేతల్లో ప్రజల ఆశల తడిబొమ్మలు కనిపించేవి. అలాంటి నాయకుడి మరణం కేవలం పార్టీకి లోటే కాదు... ప్రజలకు ఆశల కొలువు కోల్పోయినట్లూ, వైరా నియోజకవర్గం తన మొగరే కోల్పోయినట్లూ అనిపిస్తోంది.

కేటీఆర్ వెలిబుచ్చిన బాధాకరమైన స్పందనలోనే కాదు, ఈర్ళపుడి నుంచి హైదరాబాద్ వరకు పలికిన ప్రతి కన్నీటిలోనూ, దాగిన ప్రతి వేదనలోనూ - మదన్ లాల్ సేవలు, నిజాయితీ, నిబద్ధత ప్రతిఫలిస్తున్నాయి. ఆయన మరణ వార్త విస్తృతంగా వైరా మండలంలో తీవ్ర విషాదాన్ని చేకూర్చగా, రాజకీయ ప్రత్యర్థులు కూడా మౌనమవుతున్నారు. గుండె ఆగిపోయినా... ఆయన సేవా శక్తి మాత్రం పలు రాజకీయాలను స్పృశిస్తూ ఉంటుంది.

బానోతు మదన్ లాల్ రాజకీయాల్లోకి ప్రవేశించిన 2009 నుండి చివరి రోజుల వరకు ప్రజల మధ్య నుంచే నడిచారు. మొదటిసారిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడినప్పటికీ, తన రాజకీయ ప్రయాణాన్ని ఆపలేదు. 2012లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా మారారు. ఆయన విజయం స్వతంత్రంగా నడిచిన వ్యక్తికి ప్రజల ఇచ్చిన నమ్మకాన్ని చాటింది. ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు వైరా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. పథకాలు అమలులో దూకుడుతో వ్యవహరించిన ఆయన, నియోజకవర్గానికి భిన్న దిశలు చూపే నాయకుడిగా గుర్తింపు పొందారు.

**★ బీఆర్ఎస్ ప్రయాణం**
**– నిబద్ధతకు నిదర్శనం.**

వైసీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి మారిన మదన్ లాల్, పార్టీ మారినా - విలువలు మాత్రం మారలేదు. ఆయన 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓడిపోయినా, పార్టీకి అంకితంగా పని చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంఛార్జిగా పని చేస్తూ, భవిష్యత్తులో పార్టీ విజయానికి మార్గసూచిగా నిలిచారు. ఎలాంటి పదవి లేకున్నా పార్టీ పట్ల ఆయన విశ్వాసం, బాధ్యత గల వైఖరి పార్టీలో ఆయనకు ప్రత్యేక స్థానం ఇచ్చింది. నిస్వార్థంగా ప్రజల పట్ల సేవచేయాలన్న తపన ఆయనను నిజమైన ప్రజానాయకుడిగా తీర్చిదిద్దింది.

**★ గిరిజన వాణిగా**
**– బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి**

గిరిజన వర్గానికి చెందిన మదన్ లాల్, ఈ వర్గ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలిపే వారిగా నిలిచారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిధుల వినియోగంపై శ్రద్ధ తీసుకున్నారు. నియోజకవర్గంలోని ఆశావహ యువతకు మౌలిక విద్య, ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయికి చేరేలా, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసేలా పనిచేశారు.

*:నాయకుడి మౌన సంచారం - వైరా లోకంలో విషాద సంద్రం.

చివరి నాలుగు రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించడం, కేవలం కుటుంబ సభ్యులనే కాదు, వైరా ప్రజలను కన్నీరు పెట్టించింది. ఒక అనుభవజ్ఞుడైన నాయకుడు, తన మాటలకంటే తన చేతలతో ప్రజల మద్దతు పొందిన నాయకుడిగా మదన్ లాల్ జీవితం నిలిచింది. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఎలాంటి వివాదాలకు దూరంగా ఉండటం, ప్రజల పట్ల దయాగుణంతో వ్యవహరించటం, ప్రతి సమస్యను ఆత్మీయంగా చూడటం - ఇవన్నీ మదన్ లాల్ ని ఇతరుల కంటే భిన్నంగా నిలిపాయి.

**★ కేటీఆర్ సంతాపం**
**– పార్టీకి తీరని లోటు.**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు మదన్ లాల్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్టీకి, రాష్ట్రానికి, గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. "మదన్ లాల్ చేసిన సేవలు మరువలేనివి... నిజాయితీ, నిబద్ధతకు ఆయనే నిదర్శనం. మనం ఓ మంచి నాయకుడిని కోల్పోయాం," అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కేటీఆర్, మదన్ లాల్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

**★ 'శూన్యమైన నాయకత్వం.**

వైరా నియోజకవర్గంలో మదన్ లాల్ వ్యక్తిత్వం ఒక ఆధారం, ఓ మార్గదర్శనం. ఇప్పుడు ఆయన మృతి ప్రజలలో ఒక శూన్యతను సృష్టించింది. పేదల ఇంటికెళ్లి సమస్యలు వినడం, దానికి పరిష్కార మార్గాలు చూపడం - ఇది ఆయన దినచర్యలో భాగం. ఆయన మృతి ప్రజాస్వామ్యానికి, గిరిజన నాయకత్వానికి, నిజాయితీకి తలవంచే సంఘటన. వైరా ఆయనను ఎప్పటికీ మర్చిపోలేదు... ఆయన్ని చూసిన ప్రతి చూపు కన్నీటి తడిలో ఉంది.



## మదన్ లాల్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ పరామర్శ

### - ధైర్యంగా ఉండాలని కుమారుడు మృగేందర్ లాల్ కు ఓదార్పు

**హఠాన్మరణం పాలైన మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పరామర్శించారు. ఆయన కుమారుడు ఐఏఎస్ హోదాలో కోయంబత్తురు జీఎస్టీ జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న మృగేందర్ లాల్ ను ఫోన్లో ఓదార్చారు. సంఘటన జరిగిన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. మదన్ లాల్ ఆకస్మిక మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ ఫోన్లో ఓదార్పునిచ్చారు.**

# కలెక్టర్లే కీలక పాత్ర పోషించాలి

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి





**ఖమ్మం, మహా :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులతో హైదరాబాద్ లోని ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పి కొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగిలో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.

వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లై శ్రీలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, పిడి హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఎస్డీసి రాజేశ్వరి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బి.టెక్. కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**ఇల్లెందు, మహా :** ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాకతీయ విశ్వవిద్యాలయం కొత్తగూడెం లో బి.టెక్ కోర్స్ చేయుట కొరకు దరఖాస్తులు కోరడమైనదని ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లలకు 10 సీట్లు ఈ క్రింద తెలిపిన వివిధ విభాగాలలో కేటాయించరని తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్ 2,కంప్యూటర్ సైన్స్ఇంజనీరింగ్ 2 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 2 ఎలక్ట్రికల్ & ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ 2, ఎలెక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మొత్తం 10ఇట్టి దరఖాస్తు చేసుకునే యువతి యువకులకు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాల న్నారు. తెలంగాణా రాష్ట్రము నిర్వహించిన 202425 ఎంసెట్ లో ఉత్తీర్ణులై ఉండాలనీ దరఖాస్తు లో హాల్ టికెట్ నెంబర్ ర్యాంక్ స్పష్టంగా నమోదు చేయాలనీ దరఖాస్తు లో 202425 ఎం సెట్ మెరిట్ యొక్క జిరాక్స్ కాపీ సమర్పించాలనీ,దరఖాస్తు లో కుల ధ్రువీకరణ పత్రం స్తానికం నాన్‌లోకల్ సమర్పించాలన్నారు.కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి యొక్క ఐ.డి. కార్డును సమర్పించాలనీ ,కౌన్సిలింగ్ లో ఎంపికైన అభ్యర్ధులు ప్రవేశ రుసుము చెల్లించాలనీ,ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు లను జూలై నెల 14వ తేదీ లోపు అందజేయాలిని తెలియజేశారు.

## ప్రతిపాదిత నియామక పరీక్ష పేపర్ విడుదల

**ఇల్లెందు, మహా :** అడా హాక్ ప్రతిపాదికన నియామకమునకు సంబంధించి పరీక్ష పేపర్ను ఆవిష్కరించిన పాఠశాల కరస్పాండెంట్ ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు మంగళ వారం సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హై స్కూల్ నందు ఈ 2025 26 అకాడమిక్ సంవత్సరమునకు వివిధ సబ్జెక్టులలో 13 మంది ఉపాధ్యాయులను అడాహాక్ ప్రతిపాదికన నియామకమునకు సంబంధించి పరీక్ష పేపర్ను ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ జిసుధాకర్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మాట్లాడుతూనియామకమునకు 54మందిఅప్లికేషన్అప్లికేషన్స్ పెట్టుకొనగా 47మంది పరీక్షకుహాజరైనారన్నారు ఏడుగురు గైర్హాజరైనారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ నెల 29న డెమో క్లాసులు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి శ్రీనివాస్ రావు అకాడమిక్ ఇంచార్జ్ బి శ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు బి రవీందర్ ,జి ధనలక్ష్మి, టి ఉషారాణి పాల్గొన్నారు.

## మదన్ లాల్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఖమ్మం, మహా :** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీ, బీఆర్ఎస్ లో ఉన్నపుడు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మదన్ లాల్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.

## నిబద్ధత గల నాయకున్ని కోల్పోయాం

### -మదన్ లాల్ కు సిపిఐ నేతల నివాళి

**ఖమ్మం, మహా :** ఖమ్మంజిల్లా రాజకీయాల్లో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిబద్ధతతో పనిచేసే ప్రజా నాయకున్ని కోల్పోయామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గుండెపోటుతో మరణించిన మదన్లాల్ మృతదేహానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ జిల్లా రాజకీయాలకు మదన్లాల్ మృతి తీవ్ర నష్టమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.